5. చోరు లైన జారు లనా చారు లైన నెవ్వరైన = ఘోరపాపు లైనఁ క్రీస్తు – కూర్మితో రక్షించు నంచు ॥సాక్ష్య॥

6. పరమత దూషణము లేల – పరిహసించి పలుకు టేల = ఇరుగు పొరుగు వారి కెల్ల – యేసు క్రీస్తు దేవుఁ డంచు ॥సాక్ష్య॥

7. ఎల్లకాల మూరకుండ – నేల యాత్మ శాంతి లేక = తల్లడిల్లు వారలకును – తండ్రి కుమా రాత్మ పేర ॥సాక్ష్య॥

– మల్లెల దావీదు

## 357 మనోసాక్ష్యానందము

రా – శహన (చాయ : సకలేంద్రియములారా) తా–అట

ఇతరుల సాక్ష్యము – లెంతో గలిగియున్న – మరి సాక్ష్యమే మంచిది = మృతిబొందిలేచియు – న్నతమోక్ష రాజ్యాధి – పతియై యున్న యేసు – ప్రభువే మా విభుఁడైన ॥నితరుల॥

1. గురి సిలువ దెస మాకు – స్థిరమై నిలిచియున్న – దురితము తలయెత్తునే = మరి యేసు ప్రక్కలో – చొరఁబారి యందున్న – కరుణారసము గ్రోలు – టెటిఁగి యుండిన చాలు ॥నితరులు॥

2. తలవాల్చుటకు తనకు – స్థలము లే దనునట్టి – పలుకే మా కైశ్వర్యము = బలమిచ్చి యెదిగించు – ప్రభు వాగ్దత్తములే – మా – కిలలో పంచభక్ష్య – ములుగా నుండిన చాలు ॥నితరులు॥

3. బెదరించి సైతాను – కదిలింపలేనట్టి – కుదురైన విశ్వాసము = బొదలుచు మాలో నిం – పొదవుచుండిన చాలు – మదిలో నెమ్మది యిచ్చు – మా యేసు కృప గల్గ ॥నితరుల॥

– పురుషోత్తము చౌదరి

## 358 క్రైస్తవమను యుద్ధము

రా – సురటి తా–త్రిపుట

సిలువ సైనికులారా – నిలువండి వడి లేచి = బలుఁడు యేసుక్రీస్తు – ప్రభు దయ జయ మౌను ॥సిలువ॥

1. రారాజు పంపున – రణము సేయగఁ బూని = ధీరులై నిలువుఁడి – దినము శత్రుల గెల్వ ॥సిలువ॥



2. అతఁడు నిజ ధ్వజ – మత్యున్నతి నొంద = ప్రతి వీరుని గెల్చు – వరకుసేనల నడుపు ॥సిలువ॥

3. మీ స్వీయ బలమున – మీ రానుకొనకయే = మీ స్వామి బలమును – మీరు నమ్మి గెలువ ॥సిలువ॥

4. శత సహస్రము లైన – శత్రుల నెదిరించి = సతతము ప్రభు సేవ – సల్పి ధైర్యము నొంది ॥సిలువ॥

5. దేవుఁ డొసఁగినట్టి – దివ్య కవచముఁ దాల్చి = భావ ప్రార్థనాసి – బట్టి యుద్ధము సేయ ॥సిలువ॥

6. జయశీలు రగు వారు – చారు కిరీట మంది = జయశాలి క్రీస్తు దయ – జనెదరు సద్గతికి ॥సిలువ॥

– జి.మునిస్వామి

## 359 క్రైస్తవ వీరులు

రా – శంకరాభరణము తా–ఏక

వీరుల మయ్యా – జయ – వీరుల మయ్యా – మా = వైరిఁ జంప యుద్ధమాడు– శూరుల మయ్యా ॥వీరుల॥

1. మాంస లోక పి–శాచి – హింసపరచిన – మము = ధ్వంసముఁజేయ పై బడిన – ధ్వజము విడమాయా ॥వీరుల॥

2. పరమ గురు వగు – యేసు – ప్రభువు నాజ్ఞను – బహు = త్వరగఁ బ్రజకుఁ బయలుపర్చు – భటుల మే మయా ॥వీరుల॥

3. అతి దుష్ట ద్రోహులు – మము – వెతలఁ బెట్టిన – నీ =క్షితి సువార్త కొఱ కొకింత – సిగ్గు పడ మయా ॥వీరుల॥

4. భూలోక నాధులు – చాల – పోరు సల్పిన – మా = వేలుపునకుఁ బ్రాణ మైనఁ బెట్టువారము ॥వీరుల॥

– ఎ. జెఖర్యా